మున్సిపాలిటీపై ప్రత్యేక దృష్టి సారించాలి : ఎమ్మెల్యే

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 31: భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి పట్టణంలో ప్రజల సౌకర్యార్థం చేపట్టాల్సిన కార్యక్రమాలపై మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాలు కురుస్తున్నందున పట్టణంలోని బస్టాండ్, వివిధ వార్డుల్లో నీరు నిలువ కుండా చూడాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. పలు ప్రాంతా ల్లో సైడ్ డ్రైన్లు, రోడ్డు లేకుండా ఉన్నాయని, వాటిని గుర్తించి నిర్మించడానికి దృష్టి సారించాలన్నారు. పట్టణంలో కుక్క లు, కోతుల బెడద ఉండకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వీధి దీపాలు, సురక్షిత మంచినీరు ప్రతి వార్డు లో అందేలా కృషి చేయాలన్నారు. లోత ట్టు ప్రాంతాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాల న్నారు. ఈ సమావేశంలో కమిషనర్ రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

మున్సిపల్ వైస్ చైర్మన్ హరీశ్‌రెడ్డి

మొక్కలు పంపిణీ చేస్తున్న హరీశ్‌రెడ్డి

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 31: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పలు వార్డుల్లో కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఇంటింటా మొక్కలు పంపిణీ చేశారు. జవహర్‌నగర్ కాలనీలోని వైస్ చైర్మన్ ప్రజలకు మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, వార్డు కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

గణపసముద్రం వద్ద చెత్త తొలగింపు

గణపురం, ఆగస్టు 31: మండలకేంద్రంలోని చెంచు కాలనీ, గణపసముద్రం చెరువు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త తొలగింపు పనులకు శనివారం శ్రీకారం చుట్టారు. ఉదయమే పంచాయతీ సిబ్బంది చెరువులో పేరుకుపోయిన చెత్తను బయటకు తీశారు. ట్రాక్టర్లతో డంపింగ్ యార్డుకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కార్యదర్శి విజేందర్ తెలిపారు. చెరువు, కాలనీలు, రోడ్ల పక్కన చెత్త వేసేవారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

సింగరేణి స్పోర్ట్స్ కమిటీ ఎన్నిక

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 31 : భూపాలపల్లి సింగరేణి జీఎం కార్యాలయంలో స్పోర్ట్ కమిటీని ఎన్నుకున్నట్లు ఏరియా అధికార ప్రతినిధి మారుతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా జీఎం సయ్యద్ హబీబ్ హుస్సేన్, ఉపాధ్యాక్షులుగా ఎస్‌వోటు జీఎం వెంకట రామరెడ్డి, చీఫ్‌కో-ఆర్డినేటర్‌గా పర్సనల్ సెక్రటరీ మారుతి, సెక్రటరీలుగా శ్రవన్‌కుమార్, పర్స శ్రీనివాస్, కో-ఆర్డినేటర్‌గా తిరుమలను ఎన్నుకున్నట్లు చెప్పారు. జనరల్ కెప్టెన్‌గా పాక శ్రీనివాస్, ఫుట్‌బాల్ కెప్టెన్‌గా పురుషోత్తం, హాకీ కెప్టెన్‌గా శ్రవన్ కుమార్, కబడ్డీ కెప్టెన్‌గా గణేశ్, వాలీబాల్ కెప్టెన్‌గా నాగరాజు, బాల్ బ్యాట్‌మెంటన్ కెప్టెన్‌గా శ్రీనివాస్, బాస్కెట్‌బాల్ కెప్టెన్‌గా చంద్రశేఖర్, టెన్నీస్ కెప్టెన్‌గా శ్రీరాములు, క్యారమ్స్ కెప్టెన్‌గా అప్జల్, చెస్ కెప్టెన్‌గా రాజ్‌కుమార్, టెబుల్ టెన్నీస్ కెప్టెన్‌గా శ్రీనివాస్, షటిల్ కెప్టెన్‌గా శ్రీనివాస్, స్వీమింగ్ కెప్టెన్‌గా రాజమౌళిని ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

WANTED
jobs Apply Now!
★ Wanted MEP / Maintanance Manager, HR Managar Immediately Contact,Cell: 7337313271, 9949499959, 7337222112.
NTW-000
★ Wanted Front Office Staff, Accountants, Financial Counsellors, Nursing Staff, Pharmacist and OT Staff Cont: 7337313271, 9949499959, 7337222112.
NTW-000

ఎంట్రెన్స్ లేకున్నా B.Ed!
★మేనేజ్‌మెంట్ సీట్...! వాయిదాల్లో తక్కువ ఫీజు. సంప్రదించండి: JN B.Ed కాలేజీ, వేములవాడ. సెల్: 92469 32088.
NTK-0000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PLOT FOR SALE

★వరంగల్ నాయుడు పెట్రోల్‌పంప్, వరంగల్ నుండి ఖమ్మం హైవే రోడ్‌కు దగ్గరలో 248 చ.గ.లు Size: 64x35, 33 ఫీట్ల రోడ్ గల ప్లాట్ అమ్మబడును. సంప్ర: 9676147575
NTW-323349
★క్లియర్ టైటిల్ (45W X 54D) వెస్ట్ ఫేస్, LRS & బోర్ సౌకర్యం కలిగిన KUDA ప్లాట్ అమ్మబడును. KU బైపాస్ 100 ఫీట్ రోడ్‌కు 100 మీటర్ల దూరంలో, రెడ్డి కాలనీ, హన్మకొండ. 9348489945.
NT-332518
★వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. 7 ఎకరాల పొలం, బోరు బావితో సింగిల్ బిట్, భూపాలపల్లి జెన్‌కో దగ్గరగా. Ph: 7386700739.
NT-1262

To-Let / Rent
★ 3BHK Residence 2400 Sft. Semi Furnished as per vastu, Lift & Generator, Car Parking available for Rent @ Reddy colony near Vikas H.School, HNK. 8886996262.
KMM-12144

ADMISSIONS
★Seats available in Engineering, Medical & other Courses in Colleges of Hyderabad. Contact: 7799111873, 7799111874.
NT-333107-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ములుగు రూరల్: ఉధృతంగా ప్రవహిస్తున్న బొగ్గులవాగు

మంగపేట : కొత్తూరుమొట్లగూడెం శివారులో నీట మునిగిన పొలాలు

తాడ్వాయి : జంపన్నవాగును పరిశీలిస్తున్న ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి

వెంకటాపురం(నూగూరు) : కూలిన ఇంటి వద్ద వృద్ధురాలు, రెవెన్యూ అధికారి

దంచికొట్టిన వాన

- ములుగు జిల్లాలో భారీ వర్షం
- పొంగి పొర్లుతున్న వాగులు
- పలు చోట్ల జాతీయ రహదారిపైకి చేరిన వరద
- రోడ్లపై విరిగిపడిన చెట్లు.. నిలిచిన రాకపోకలు
- కోతకు గురవుతున్న సాగు భూములు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, ఆగస్టు 31: ములుగు జిల్లాలో ఊదురు గాలులతో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. శుక్రవారం రాత్రి నుంచి వెల్లవారే వరకు కురిసిన వర్షం శనివారం సాయంత్రం వరకు తెరిపించింది. వరదలకు వాగులు పొంగి పొర్లుతున్నాయి. జాతీయ రహదారిపైకి వరద చేరి వాహనాల రాకపోకలు ఇబ్బందులు ఏర్పడ్డాయి. పలు చోట్ల చెట్లు విరిగి పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ములుగు మండలం సర్వాపురం-జగ్గన్నగూడెం గ్రామాల మధ్యలో ఉన్న బొగ్గులవాగు వాగు ఉగ్రరూపం దాల్చడంతో లోలెవల్ వంతెన మీదుగా జగ్గన్నగూడెం, సర్వాపురం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో గ్రామస్తులు హైలెవల్ వంతెన మీదుగా రాకపోకలను కొనసాగించారు. ఏటూరునాగారం మండలంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. పిడుగుపాటుతో పలు ఇండ్లలో ఫ్రిజ్‌లు, టీవీలు, ఫ్యాన్లు కాలిపోయాయి. దొడ్ల సమీపం

కాటారం : గోపాల్‌పూర్‌లో వర్షానికి కూలిన ఇల్లు

వెంకటాపురం(నూగూరు) : రోడ్డుపై కూలిన వృక్షం

గోవిందరావుపేట: కురుస్తున్న వర్షం

లోని జంపన్నవాగు, ఎలిశెట్టిపల్లి సమీపంలోని జంపన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. చిన్నబోయినపల్లి శాపల్లి మధ్యలో రోడ్డుపై చెట్టు విరిగిపడి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దొడ్లవాగు సందర్శించేందుకు వెళ్తున్న తహసీల్దార్ జగదీశ్వర్ చెట్టు విరిగిపడటంతో వెనక్కి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. శిథిలావస్థకు చేరుకున్న ఇండ్ల యజమానులకు పంచాయతీ కార్యదర్శి రమాదేవి, సిబ్బంది వెంకన్న నోటీసులు జారీ చేసి ఇండ్లను వదిలి సురక్షిత ప్రాంతానికి తరలివెళ్లాలని సూచించారు. మంగపేట-బోరునర్సాపురం గ్రామాల నడుమ ప్రవహిస్తున్న గౌరారం వాగు ప్రవాహం పెరిగింది. ఈసీజన్‌లో వాగు ప్రవాహం బోరునర్సాపురం తీరం వైపుకు మళ్లడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రవాహం ఇలాగే పెరిగితే కరకట్ట కూడా దెబ్బతిని గ్రామానికి ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడుతుందని గ్రామస్తులు వాపోతున్నారు. కొత్తూరు మొట్లగూడెం శివారులో పంటలు నీటమునిగాయి. తాడ్వాయి మండలం మేడారంలోని జంపన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. లవ్వాల స్టేజి వద్ద గల జనగలంచ వాగు రోడ్డు పైనుంచి ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. ప్రాజెక్టు నగర్ నుంచి వెంగళాపూర్ వెళ్లే దారిలో బాంబుల ఒర్రె వద్ద రోడ్డు మీదుగా భారీగా వరద ప్రవహిస్తుండడంతో అక్కడే ఉన్న ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి ప్రజలను రోడ్డు దాటించారు. అలాగే కామారం, కొండపర్తి స్టేజీ వద్ద జాతీయ రహదారిపై అడ్డుగా భారీ వృక్షాలు కూలిపోగా ఎస్సై సిబ్బందితో కలిసి వెళ్లి వాటిని తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. గోవిందరావుపేట మండలం పస్రా గ్రామంలోని అభ్యుదయ కాలనీ సమీపంలో జాతీయ రహదారిపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నది. గోవిందరావుపేట శివారు దయ్యాలవాగు నీరు సమీప ఇండ్ల లోకి నీరు చేరే అవకాశం ఉండటంతో వారిని పునరావాస కేంద్రానికి వెళ్లాలని పోలీసులు సూచించారు. లక్నవరానికి భారీగా నీరు రావడంతో మళ్లీ అలుగు పడుతున్నది. రామప్ప చెరువులోకి భారీగా వరద నీరు వస్తుండటంతో 29.2 అడుగులకు నీటిమట్టం చేరుకుంది. మోరంచవాగు ఉధృతితో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వెంకటాపురం(నూగూరు) మండలం మొర్రవానిగూడెం గ్రామంలో శుక్రవారం కురిసిన వర్షానికి మల్లమ్మకు చెందిన ఇల్లు కూలిపోయింది. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు ఇంటి వద్దకు చేరుకొని బాధితురాలి నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్టీ మర్రిగూడెం గ్రామంలో భారీ వృక్షం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై పడి రోడ్డుకు అడ్డగా కూలింది. దీంతో గ్రామానికి రాకపోకలు బంద్ అయ్యాయి. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది చెట్టును తొలగించారు. కాటారం మండలం దేవరాంపల్లి, శంకరంపల్లి, బొప్పారం, దామెరకుంట తదితర గ్రామాలలో పత్తి పంటలు నీట మునిగాయి. గోపాల్‌పూర్‌లో దుర్గం రాజు అనే వ్యక్తికి చెందిన ఇల్లు వర్షం ధాటికి ధ్వంసమైంది. పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

ములుగు జిల్లాలో 5.7 సెం.మీ వర్షపాతం

ములుగురూరల్, ఆగస్టు31: ములుగు జిల్లాలో గడిచిన 24 గంటల్లో 5.7 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతమైన మంగపేటలో అత్యధికంగా 9.3 సెంటీ మీటర్లు, ఏటూరునాగార 8.1, గోవిందరావుపేట 8.3, వెంకటాపూర్ 5.1, ములుగు 4.7, తాడ్వాయి 4.8, కన్నాయిగూడెం 2.6, వాజేడు 2.2, వెంకటాపురం(నూగూరు) మండలంలో 6.7 సెంటీ మీటర్ల వర్షపాతం కురిసిందని వారు తెలిపారు.

భూపాలపల్లి జిల్లాలో 3 సెం.మీ..

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 31 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో శనివారం ఉదయం 8:30 గంటల వరకు 3 సెంటీ మీటర్ల సగటు వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మహదేవపూర్ మండలంలో 1.5 సెంటీ మీటర్లు, మహాముత్తారం 3.2, పలిమెల 4.8, కాటారం 2.9, మల్హార్‌రావు 3.9, టేకుమట్ల 2.4, మొగుళ్లపల్లి 3.2, చిట్యాల 2.8, రేగొండ 3.7, గణపురం 1.2, భూపాలపల్లి మండలంలో 3.7 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు పేర్కొన్నారు.

భూపాలపల్లిలో మూడు రోజులు భారీ వర్షాలు

- అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి
- కలెక్టరేట్, మండల స్థాయిలో కంట్రోల్ రూం ఏర్పాటు
- కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 31 : వాతావరణ శాఖ జిల్లాకు రెడ్ అలెర్ట్ ప్రకటించిన నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో మండల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో వర్షాలపై ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. వాతావరణ శాఖ సూచన మేరకు రాబోయే మూడు రోజులు జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికారులు పనిచేసే చోట కార్య స్థానాల్లోనే ఉండాలని, మండల, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, వర్షాలు, వరదలు సంభవించినప్పుడు లో లెవల్ కల్వర్టులు, నీరు చేరిన రహదారులు దాటకుండా రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పశువులను మేతకు వదలకుండా ఇంటిపట్టునే ఉంచాలని, వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు వ్యవసాయ పనులకు వెళ్లొద్దన్నారు. పలిమెల, మహాముత్తారం మండలాలు లోతట్టు ప్రాంతాల్లో ఉన్నాయని, ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. శిథిలావస్థకు చేరుకున్న ఇండ్లను గుర్తించి ప్రజలు నివాసం ఉండకుండా చూడాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలని ఆదేశించారు. గజ ఈత గాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. జిల్లా స్థాయిలో 24 గంటలు పనిచేసేలా కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. అత్యవసర సేవలకు 90306 32608, 18004251123 కంట్రోల్ రూము నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. సమావేశంలో జడ్పీ సీఈవో విజయ లక్ష్మి, ఆర్డీవో మంగీలాల్ పాల్గొన్నారు.

అంకిత భావం కలిగిన వ్యక్తి వెంకటేశ్వర్లు

విధుల్లో నిబద్ధత, అంకితభావం కలిగిన వ్యక్తి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. శనివారం ఐడీవోసీ కార్యాలయంలో రెవెన్యూ, అన్ని శాఖల అధికారులు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు ఆత్మీయ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించగా, కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే జీఎస్ఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు దంపతులను శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో ఖాజా, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌ను శాలువాతో సన్మానిస్తున్న కలెక్టర్

సింగరేణి ఉపరితల గనుల్లో నిలిచిన బొగ్గు ఉత్పత్తి

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 31 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నది. దీంతో భూపాలపల్లి సింగరేణి ఏరియాలోని ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలుగుతున్నది. శనివారం భూపాలపల్లి సింగరేణి ఏరియాలోని కేటీకే ఓసీ-2, 3 గనుల్లో వరద నీరు చేరి బురదయమై బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. దీంతో సింగరేణి సంస్థకు దాదాపు రూ. కోటి మేర నష్టం వాటిల్లినట్లు సింగరేణి అధికారులు తెలిపారు.

హామీలు నిలబెట్టుకోవాలని మంత్రికి వినతి

ములుగురూరల్, ఆగస్టు 31 : అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీ ప్రకారం.. ఉద్యోగ విరమణలో పింఛన్, రూ. 2 లక్షలు, ఆయాకు రూ. లక్ష ఇస్తామని ఇచ్చిన హామీని మంత్రి సీతక్క నిలబెట్టుకోవాలని సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ సిబ్బందికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ విషయంలో ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా మంత్రి సీతక్క కృషి చేయాలన్నారు. సీఐటీయూ జిల్లా అంగన్‌వాడీ అధ్యక్ష, కార్యదర్శులు సమ్మక్క, సరోజన, పద్మరాణి, రుక్మిణి ఉన్నారు.

ఎక్సైజ్ తీరుపై ఆటో డ్రైవర్ల ధర్నా

కాటారం, ఆగస్టు 31 : ఎక్సైజ్ అధికారుల తీరును నిరసిస్తూ మండలకేంద్రంలోని 353(సీ) జాతీయ రహదారిపై శనివారం ఆటో డ్రైవర్లు ధర్నాకు దిగారు. మండలంలోని ధర్మసాగర్‌కు చెందిన మాదరబోయిన సతీశ్ శుక్రవారం ఆటోలో ప్రయాణికులను తీసుకొని కాటారం నుంచి దామెరకుంటకు వెళ్తుండగా గంగారం వద్ద ఓ మహిళ ఆటోలో ఎక్కింది. గంగారం శివారులో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆటోను తనిఖీ చేయగా సదరు మహిళ వద్ద గుడుంబా లభించింది. దీంతో అధికారులు ఆటోను సీజ్ చేసి డ్రైవర్‌ను బైండోవర్ చేశారు. మహిళ వద్ద గుడుంబా ఉన్న విషయం తెలియదని, ఆమె పట్టుబడితే తనను ఎలా బాధ్యుడిని చేస్తారని, ఆటో సీజ్ చేయొద్దని బతిమిలాడినా వినలేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. దీంతో అతనికి మద్దతుగా మండలంలోని ఆటో డ్రైవర్లు, పలు పార్టీలు, వివిధ సంఘాల నాయకులు ధర్నాలో పాల్గొన్నారు. ఆటోను వదిలిపెట్టి డ్రైవర్‌పై పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కాటారం సీఐ నాగార్జున రావు చేరుకొని ఆటో డ్రైవర్లకు నచ్చచెప్పి ధర్నాను విరమింపచేశారు.

బురదలో దిగబడిన బస్సు వెలికితీత

వాజేడు, ఆగస్టు 31 : మండలకేంద్రంలోని గ్రామశివారులో గుమ్మడిదొడ్డి వెళ్లే ప్రధాన రహదారిపై శుక్రవారం రాత్రి భద్రాచలం నుంచి పేరూరు వెళ్లే ఆర్టీసీ బస్సు గుంతలో దిగబడింది. కాగా, శనివారం ఉదయం ఎస్సై సూచనల మేరకు పోలీసు సిబ్బంది ట్రాక్టర్ సాయంతో బస్సును బయటకు తీశారు.

క్యాంటీన్ పనులను ముమ్మరం చేయాలి

ములుగురూరల్, ఆగస్టు 31: ములుగు ప్రభుత్వ దవాఖానలో ఏర్పాటు చేస్తున్న మహిళా శక్తి క్యాంటీన్ పనులు ముమ్మరం చేయాలని డీఆర్డీవో సంపత్‌రావు సూచించారు. శనివారం ఆయన ప్రభుత్వ దవాఖానలో చేపడుతున్న క్యాంటీన్ పనులను పరిశీలించి మాట్లాడారు. క్యాంటీన్ ఏర్పాటు కోసం చింతలపల్లికి చెందిన వెలుగు జ్యోతి గ్రామాఖ్య సంఘం వర్షిత సంఘ సభ్యులురాలైన ఎనగందుల విజయకు క్యాంటీన్ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. వారికి శ్రీ నిధి నుంచి రూ. లక్ష 20 వేలు, సీఐఎఫ్ నుంచి రూ. లక్షను రుణంగా మంజూరు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట దవాఖాన సూపరిండెంట్ జగదీశ్వర్, ఏపీడీ బాలస్వామి, డీపీఎంలు సతీశ్, గోవింద్‌చౌహాన్, ఏపీఎం పాషా, సీసీలు ఉన్నారు.

సోషల్ మీడియా ఇన్‌చార్జికి చేయూత

సతీశ్‌ను పరామర్శిస్తున్న గోవింద్‌నాయక్

మంగపేట, ఆగస్టు 31: మండలంలోని తిమ్మంపేటకు చెందిన బీ ఆర్ఎస్ సోషల్‌మీడియా ఇన్‌చార్జి పూజారి సతీశ్‌ను శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవిందునాయక్ పరామర్శించి, రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు అర్జున్, మేడారం ట్రస్టు బోర్డు మాజీ మాజీ డైరెక్టర్లు రాజేందర్, ఆదిరెడ్డి, ములుగు మాజీ ఆత్మ చైర్మన్ ఓదెలు పాల్గొన్నారు. అలాగే కమలాపురంలో డిష్ కేబుల్ వర్కర్ కే సత్యం ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించి, రూ. 3 వేల ఆర్థిక సాయం అందజేశారు.

మద్యానికి బానిసై ఒకరి ఆత్మహత్య

చిట్యాల ఆగస్టు 31 : మద్యానికి బానిసై ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలకేంద్రంలోని వెంకట్రావుపల్లి(సీ) లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బండి శ్రీనివాస్ (35) కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఆరు నెలల నుంచి మతిస్థిమితం కోల్పోయి అసభ్యకరంగా ప్రవర్తిస్తూ కుటుంబ సభ్యులతో గొడవ పడు తుండేవాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి సైతం గొడవపడి భోజనం చేసి పడుకున్నాడు. శని వారం తెల్లవారు జామున భార్య రమ బాత్‌రూం వద్దకు వెళ్లగా శ్రీనివాస్ మరుగుదొడ్డిలోని ఇనుప వైపుకు ఉరేసుకొని ఉన్నాడు. దీంతో ఆమె కేకలు వేయగా కుటుంబ సభ్యులు అక్కడికి వచ్చి తాడును తీయగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు అక్కడికి వచ్చి పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. మృతుడి తల్లి విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ద ర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. నిరుపేద మృ తుడి కుటుం బానికి జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలీ మా రుతి దహన సంస్కారాల నిమిత్తం రూ.5వేల ఆర్థిక సాయంతో పాటు, స్థానికులు చందాలు వేసుకొని దహనం చేశారు.

భర్త వేదింపులతో మహిళ..

గోవిందరావుపేట, ఆగస్టు 31 : అదనపు కట్నంతో పాటు మరో యువతిని ప్రేమించి భార్యను వేదింపులకు గురి చేయడంతో మనస్తాపంతో ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తండ్రి తూర్పాటి రాజమొగిలి కథనం ప్రకారం.. వరంగల్ జిల్లా చింత నెక్కొండ గ్రామానికి చెందిన పత్తిరి మోహన్‌తో చల్వాయికి చెందిన తన బిడ్డ పత్తిరి శిరీష (22)కు గత సంవత్సరం ఆగస్టు 6న వివాహమైందన్నారు. పెళ్లి అయిన రెండు నెలలకే మరో యువతితో వివాహేతర సంబంధం పెట్టుకొని అదనపు కట్నం తీసుకురావాలని, లేకుంటే నా దగ్గరికి రావొద్దని వేదించాడన్నారు. ఆరు నెలల నుంచి పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ నిర్వహించినప్పటికీ మోహన్ తన ప్రవర్తన మార్చుకోకుండా వేధించేవాడన్నారు. దీంతో మనస్తాపం చెంది శిరీష గురువారం సాయంత్రం ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగిందన్నారు. సాయంత్రం ఇంటికి వచ్చే సరికి శిరీష స్పృహతప్పి పడిపోయి ఉందని, వెంటనే ములుగు ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు చెప్పారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స అందించిన డాక్టర్లు నాలుగు గంటల వ్యవధిలో బతకడం కష్టమని చెప్పారన్నారు. దీంతో ప్రైవేట్ దవాఖానలో వైద్య ఖర్చులు కట్టలేని స్థితిలో ఎంజీఎం దవాఖానకు తరలిస్తుండగా మృతి చెందినట్లు ఆయన తెలిపారు. శిరీష మృతికి కారకుడైన మోహన్ ప్రస్తుతం ఏటూరునాగారం మిషన్ భగీరథ ఏఈగా పనిచేస్తున్నాడని, వెంటనే పోలీసులు అరెస్టు చేయాలని రాజమొగిలి కోరారు.

హెచ్‌సీఏలో జిల్లా ఆటగాడికి స్థానం

ములుగురూరల్, ఆగస్టు 31: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ టీ 20 జట్టుకు ములుగు జిల్లా కేంద్రానికి చెందిన ఫర్‌హాన్ ఎంపికైనట్లు ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు దనసరి సూర్య, ప్రవీణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత వారం రోజుల క్రితం జరిగిన టీ 20 క్రికెట్ మ్యాచ్‌లో ఫర్‌హాన్ ప్రతిభ చూపి గ్రామ స్థాయి నుంచి హెచ్‌సీఏ జట్టులో స్థానం సాధించారని పేర్కొన